# VISAKHAGOVT.DEGREECOLLEGEforWOMEN
## EVENTORGANIZEDREPORT
## (2019-2020)

| | |
|---|---|
| **TitleoftheActivity** | ANNUALDAY:GROUPDANCECOMPETITIONS |
| **DateofActivityOrganized** | 23.02.2020 |
| **NameofDepartment** | AllDepartments |
| **Chairman** | Dr.S,ShobhaRani<br>Principal |
| **Co-ordinator** | Smt.N.Sarada |
| **No.ofParticipants** | 20 |
| **Programmereport** | Our college celebrated Annual Day on 23-02-2020 in theopen auditorium.The program was presided over by theprincipal of our college Dr. S.Shobha Rani.All the parentswere invited for this occasion. Teachers and studentsparticipated in the program and were entertained byculturalperformances.Prizesweregiventothewinners. |
| **ObjectiveoftheActivity** | A college annual report that reflects the teamwork of ourpeers and aims to showcase the talents and achievementsofstudents. |
| **OutcomeoftheActivity** | It is achieved by bringing out the hidden talents andboosting their self-confidence. The following two teamswere given prizes.<br>1. P.Lalithateam<br>2. S.Ashateam |

PRINCIPAL
Visakha Govt. Degree College (W)
VISAKHAPATNAM - 20

**(2019-2020)**

# PAPER CLIPPINGS

# విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**అల్లిపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో 43వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శోభారాణి అధ్యక్షత వహించారు. ప్రార్థన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం కళాశాలలో జరిగిన ముఖ్య విశేషాలు కళాశాలను సందర్శించిన అతిథుల గురించి ఇక్కడ జరిగిన కార్యక్రమాలు విద్యార్థులు సాధించిన విజయాలను గూర్చి వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి లక్ష్యసాధనకు ఏకాగ్రతతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోర్టు ట్రస్టు ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏరంగంలోనైన కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఎప్పుడు వుంటాయని విద్య అనేది బ్రహ్మాస్త్రం వంటిదని చెప్పారు. లక్ష్యసాధనకు ఆత్మవిశ్వాసం అవసరమని ఉద్ఘాటించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లికి ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బి.మోహని డైరక్టర్ దూరవిద్య ఆంధ్ర విశ్వకళాపరిషత్ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ దేశభక్తి కలిగి వుండాలని సంస్కృతిని పరిరక్షించుకోవాలని అన్నారు. అనంతరం విద్యలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ సిహెచ్ అనూరాధ, కల్చరల్ కో-ఆర్డినేటర్ ఎన్ఎస్ శారద, కె.గీతాంజలి, సిహెచ్.శాంతీదేవి, ఆర్.హరిత, ఇతర ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు.

Tue, 26 February 2019
epaper.swatantravaartha.com/c/37113453



చిందేసిన జానపదం



అడుగులో అడుగేసి.. విద్యార్థినులతో కలిసి నృత్యం చేస్తున్న ప్రిన్సిపాల్ శోభారాణి

- మహిళా కళాశాల 43వ వార్షికోత్సవంలో అమ్మాయిల హడావుడి
- వేడుకగా వినోద కార్యక్రమాలు
- పట్టుదలతో రాణించాలని అతిథుల సూచనలు
- కెరీర్‌లో అభ్యున్నతికి మార్గదర్శకాలు

# కేరింతలు.. తుళ్లింతలు

డాబాగార్డెన్స్: అమ్మాయిలు ఆడారు.. పాడారు. ఆనందాతిశయంతో ఉప్పొంగిపోయారు. విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల 43వ వార్షికోత్సవం సందర్భంగా వారు ఉత్సాహంగా.. ఉల్లాసంగా కేరింతలు. కార్యక్రమంలో పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు, ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ టి.ఎస్.ఆర్.ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. 2018–19 విద్యా సంవత్సరానికి సంబంధించి ముఖ్య విశేషాలు, కళాశాలను సందర్శించిన అతిథులు, కళాశాలలో చేపట్టిన కార్యక్రమాలు, విద్యార్థులు సాధించిన విజయాల గురించి వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకుని, కష్టపడి లక్ష్యసాధనకు ఏకాగ్రతతో కృషి చేయాలని సూచించారు. అనంతరం పోర్టు ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.

టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినులు తల్లిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏయూ దూరవిద్య డైరెక్టర్ బి.మోహన్ మాట్లాడుతూ దేశభక్తి కల్గి ఉండాలని, సంస్కృతిని పరిరక్షించుకోవాలని సూచించారు. అనంతరం విద్యలో ప్రతిభ సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ సీహెచ్ అనురాధ, కల్చరల్ కో–ఆర్డినేటర్ ఎస్.శారద, కె.గీతాంజలి, సీహెచ్ శాంతిదేవి, ఆర్.హరిత పలువురు అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

**ప్రోత్సాహక బహుమతులు**

క్రీడల్లో రాణిస్తున్న పలువురు విద్యార్థినులకు ప్రశంసగా, ఒలింపిక్ అసోసియేషన్ విశాఖ శాఖ చైర్మన్ టి.ఎస్.ఆర్.ప్రసాద్ ఒక్కో విద్యార్థికి రూ.1000 అందజేశారు. జి.లక్ష్మి (బ్యాడ్మింటన్), ఎస్.ఎస్.ఎల్.లావణ్య, సీహెచ్ సాయిలత, ఎ.భారతి, (వాలీబాల్ ), బాల్ బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న వి.దేవి, కె.ప్రమీలకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.



కాళీమాతగా అభినయం

సాక్షి Wed, 27 February 2019
https://epaper.sakshi.com/c/37113182








Prize winners

RNI.NO.APTEL/2015/65467

# రైట్ ఛాయిస్

తెలుగు దిన పత్రిక

# ఘనంగా 43వ ప్రభుత్వ మహిళా కళాశాల వార్షికోత్సవ సంబరాలు








**విశాఖపట్నం, ఫిబ్రవరి 26(రైట్‌ఛాయిస్):** నగరంలో ప్రభుత్వ మహిళా కళాశాల 43వ వార్షికోత్సవ సంబరాలు 26 తేదీ మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్ శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పోర్టు చైర్మన్ ఎం. టి. కృష్ణబాబు విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేశారు. ప్రార్థన అనంతరం కృష్ణబాబు మాట్లాడుతూ ఏరంగంలోనైనా కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, విద్యా అనేది బ్రహ్మాస్త్రం లాంటిది అని చెప్పారు. లక్ష్య సాధనకు ఆత్మ విశ్వాసం అవసరమని ఉద్బోధించారు. విద్యార్థులు కష్టపడి నిరంతరం కృషి చేస్తూ ఏ నిర్ణయం తీసుకున్న తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. ఆరోజుకి ఆరోజు చదివి విజయం సాధిస్తామనుకోవడం పొరపాటేనని అన్నారు. పిల్లల్లో పట్టుదల ఉండాలి. ఆరోజుల్లో ఐఏఎస్‌లో మన ఇండియాకి ఎనభై మంది సెలెక్ట్ ఐతే మన రాష్ట్రం నుండి 6 మంది సెలెక్ట్ అయ్యామని, అందులో నేను ఒకడిని అని గర్వంగా చెప్పుకున్నారు. ఈ ఆరుగురు జిల్లా పరిషత్ స్కూల్‌లో చదివినవారేనని అన్నారు. ఈ రోజు ఇష్టంగా చదివితే రాబోయే రోజుల్లో సుఖంగా ఉంటారని ఆయన అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన టీఎస్ ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ తల్లులను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆంధ్రవిశ్వకళాపరిషత్ దూరవిద్య డైరెక్టర్ బి.మోహిని ప్రసంగిస్తూ దేశ భక్తి కలిగి యుండాలని సంస్కృతి పరిరక్షించుకోవాలని చెప్పారు. అనంతరం విద్యలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు బహూకరించారు. శోభారాణి మాట్లాడుతూ 2018-2019 సంవత్సరంలో కళాశాలలో జరిగిన ముఖ్యవిశేషాలు, కళాశాలను సందర్శించిన అతిథులను గురించి, కళాశాలలో జరిగే కార్యక్రమాలు, విద్యార్థులు సాధించిన విజయాలు గూర్చి వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి లక్ష్య సాధనకు ఏకాగ్రతతో కృషి చేయాలని చెప్పారు. నేషనల్ లెవెల్, మరియు యూనివర్సిటీ లెవెల్‌లో జి.లక్ష్మి బ్యాడ్మింటన్‌లో, ఎస్.ఎస్.ఎల్ లావణ్య వాలీబాల్, సి.హెచ్ సాయిలత వాలీబాల్, ఏ భారతి వాలీబాల్, వి.దేవి బాల్ బ్యాడ్మింటన్, కె. ప్రమీలా బాల్ బ్యాడ్మింటన్, విజయం సాధించారు. విజయం సాధించిన వారికి టీ.ఎస్.ఆర్ ప్రసాద్ ఎండోమెంట్ చేస్తూ ఒకొక్కరికి 1000 రూపాయలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ సి.హెచ్.అనురాధ, కల్చరల్ కో-ఆర్డినేటర్ ఎస్.శారద, కె. గీతాంజలి, సి హెచ్. శాంతిదేవి, ఆర్ హారిత, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రసంగం అనంతరం విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.












VISAKHA GOVT. DEGREE & P.G. COLLEGE (W)
Old Jail Road, Visakhapatnam 530020
(NAAC ACCREDITED " B " GRADE INSTITUTION)

INVITATION

We cordially invite you to the 43rd College Anniversary on 26th Feb-2019 at 10.30 A.M.

President
Dr. S.SHOBHA RANI.,
M.Sc., M.Phil.,Ph.D.
Principal
Visakha Govt. Degree & P.G. College (W),
Visakhapatnam.

Chief Guest
Sri .M.T. KRISHNA BABU., IAS
Chairman, Visakhapatnam Port Trust

Guests of Honour
Prof. B.MOHINI.,
M.A., B.Ed., Ph.D.
Director, School of Distance Education
Andhra University, Visakhapatnam

Dr. D. Y. N. VARMA.,
M.Com., M.Phil., Ph.D., B.L.,
Regional Joint Director. (FAC)
RAJAMAHENDRAVARAM, E.G.DIST.

Special Invitee
Sri.T.S.R.K. PRASAD.,
Retd. Additional. Supdt. of Police
Chairman The Olympic Association Visakhapatnam

Principal
Staff and Students
Visakha Govt. Degree & P.G. College (W),
Visakhapatnam

**INVITATION CARD**

# విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**అల్లిపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో 43వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శోభారాణి అధ్యక్షత వహించారు. ప్రార్థన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం కళాశాలలో జరిగిన ముఖ్య విశేషాలు కళాశాలను సందర్శించిన అతిథుల గురించి ఇక్కడ జరిగిన కార్యక్రమాలు విద్యార్థులు సాధించిన విజయాలను గూర్చి వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి లక్ష్యసాధనకు ఏకాగ్రతతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన పోర్టు ట్రస్ట్ ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏరంగంలోనైన కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఎప్పుడు వుంటాయని విద్య అనేది బ్రహ్మాస్త్రం వంటిదని చెప్పారు. లక్ష్యసాధనకు ఆత్మవిశ్వాసం అవసరమని ఉద్ఘాటించారు. గౌరవ అతిధిగా విచ్చేసిన టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లికి ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బి.మోహని డైరక్టర్ దూరవిద్య ఆంధ్ర విశ్వకళాపరిషత్ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ దేశభక్తి కలిగి వుండాలని సంస్కృతిని పరిరక్షించుకోవాలని అన్నారు. అనంతరం విద్యలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ సిహెచ్ అనూరాధ, కల్చరల్ కో-ఆర్డినేటర్ ఎన్ఎస్ శారద, కె.గీతాంజలి, సిహెచ్.శాంతీదేవి, ఆర్.హారిత, ఇతర ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు.

Tue, 26 February 2019
epaper.swatantravaartha.com/c/37113453